# 116th meeting of the India-Pakistan Permanent Indus Commission

March 24, 2021

---

# భారత్-పాకిస్థాన్ శాశ్వత సింధూ కమిషన్ 116వ సమావేశం

మార్చి 24, 2021

భారత్ మరియు పాకిస్థాన్ సింధూ కమిషనర్లతో కూడిన శాశ్వత సింధూ కమిషన్ (పీఐసీ) వార్షిక సమావేశం 2021 మార్చి 23-24 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగింది. 1960లో భారత్ మరియు పాకిస్థాన్‌ల మధ్య కుదిరిన సింధూ నదీజలాల ఒప్పందం నిబంధనల కింద, ఇరువురు కమిషనర్లు కనీసం ఏడాదికి ఒకసారైనా భారత్ మరియు పాకిస్థాన్‌లలో ఒకదాని తర్వాత మరొక చోట సమావేశం కావాల్సి ఉంటుంది. కోవిడ్ 19 మహమ్మారి పరిస్థితుల కారణంగా విధించిన నియంత్రణల నేపథ్యంలో గతేడాది సమావేశం జరగలేదు.

పాకాల్‌దుల్ (1000 మెగావాట్లు) మరియు లోయర్ కల్నాయ్ (48 మెగావాట్లు) అనే రెండు భారతీయ ప్రాజెక్టులకు సంబంధించిన డిజైన్లపై చర్చలు కొనసాగాయి. ఒడంబడికలోని నియమ నిబంధనలకు పూర్తి అనుగుణంగానే ఈ ప్రాజెక్టులకు రూపకల్పన చేసినట్లు భారతీయ పక్షం వివరించింది అలాగే తమ వాదనలకు మద్దతుగా సాంకేతిక సమాచారాన్ని అందజేసింది.

భారత్ అభివృద్ధి చేసేందుకు తలపెట్టిన ఇతర జలవిద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించిన డిజైన్‌ల సమాచారాన్ని పంచుకోవాల్సిందిగా భారత్‌ను పాకిస్థాన్ పక్షం కోరింది. ఒడంబడికలోని నిబంధలను అనుసరించి అవసరమైన సందర్భంలో ఆ సమాచారాన్ని అందిస్తామని భారతీయ పక్షం హామీ ఇచ్చింది.

ఈ సమావేశం సుహృద్భావపూర్వకంగా జరిగింది. ఒడంబడిక కింద ద్వైపాక్షిక చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకునే ప్రయత్నాల్లో భాగంగా మరింత తరచుగా భేటీ కావడానికి తాము కట్టుబడి ఉన్నట్లు ఇరువురు కమిషనర్లు పునరుద్ఘాటించారు. పరస్పరం ఆమోదనీయమైన తేదీల్లో తదుపరి పీఐసీ సమావేశాన్ని పాకిస్థాన్‌లో నిర్వహించేందుకు అంగీకారం కుదిరింది.

**న్యూఢిల్లీ**

**మార్చి 24, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.